# అందరి ప్రాంగణం..అందరికి భారం

**కొడిమ్యాల, మార్చి 24 (చట్టం) :** అందరి ప్రాంగణం..అందరికి భారంగా మారింది. మండల కేంద్రంలోని ప్రయాణ ప్రాంగణం నిర్వహణ లోపం, వసతుల లేమితో దుర్వినియోగంగా మారి ప్రయాణికులకు శాపంగా మారింది. ప్రాంగణం బయట ఉన్న ఒకే ఒక చెట్టు ప్రయాణికులకు గొడుగుగా మారి ఎండ, వాన భారీ నుండి కాపాడుతుంది. ఈ ప్రాంగణం సమస్యపై మీడియా ముఖంగా ఎన్నిసార్లు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చినా స్పందన కరువై..భారంగా మారి సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రయాణ ప్రాంగణంపై స్పందించి తగు నిర్ణయం తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.




## ఎస్ ఆర్ ఆర్ కళాశాల జాతీయ సేవా పథకం జీవశాస్త్ర విభాగానికి చెందిన నాలుగవ యూనిట్ ప్రత్యేక శిబిరం ఘనంగా ప్రారంభోత్సవం ;

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా/ మార్చి 24 ,(చట్టం బ్యూరో) :**

జాతీయ సేవా పథకం ఏడు రోజుల ప్రత్యేక శిబిర శిబిషాన్ని ఆరంభించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి.

స్థానిక శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల నాలుగో యూనిట్ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం రామడుగు మండలం మోతే గ్రామంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి డాక్టర్ పడాల తిరుపతి ఆధ్వర్యంలో ప్రారంభించబడింది. గ్రామ ప్రథమ పౌరురాలు బత్తిని భవాని ప్రవీణ్ , ఉపసర్పంచ్ కుమ్మరి అనిల్ కుమార్ ఈ కార్యక్రమ ప్రారంభంలో లాంఛనంగా తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు శ్రీమతి ఆరేపల్లి సుమలత, శ్రీమతి దుర్గం జయసుధ, శ్రీమతి నేరేళ్ల స్రవంతి, శ్రీమతి మామిడిపల్లి భాగ్యలక్ష్మి , పూదరి శ్రీనివాస్, గజ్జల మౌనిక, చీకటి మల్లేశం మొదలైన వార్డు మెంబర్లు తమ తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ జాతీయ సేవా పథకం ద్వారా విద్యార్థుల్లో సేవాభావం, అంకితభావం, స్నేహభావం, త్యాగభావం, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకొని, పరిపూర్ణ మూర్తిమత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వృక్ష శాస్త్ర విభాగాధిపతి పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ తిరుక్కోవల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే జాతీయ సేవా పథకం తో పాటు సేవ భావాన్ని అలవర్చుకోవాలని మోతే గ్రామంలో మంచి సర్వేను నిర్వహించి గ్రామానికి కావలసిన ఒక ప్రత్యేక నివేదికను తయారు చేయాలని సూచించారు. కార్యక్రమంలో జంతు శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కిరణ్ మై కామాద్రి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఏడు రోజుల ప్రత్యేక శిబిరంలో వివిధ సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని చిన్న పిల్లలు మరియు మహిళల్లో ఆరోగ్య చిట్కాలతోపాటు, కాలానుగుణంగా వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తత మరియు జాగ్రత్తల గురించి తెలియజేయాలని సూచించారు కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ రౌతు రాధాకృష్ణ, మహమ్మద్ తాహిర్ హుస్సేన్, డాక్టర్ బి సతీష్, డాక్టర్ తోట మహేష్, మోతే ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి లక్ష్మణ్ కుమార్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు




## విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**ఏ ఐ ఎస్ బి రాష్ట్ర నాయకులు అతికం రాజశేఖర్ గౌడ్**

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా/ మార్చి 24,( చట్టం బ్యూరో)** :విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా విఫలమయ్యాయని ఏ. ఐ. ఎస్. బి రాష్ట్ర నాయకులు అతికం రాజశేఖర్ గౌడ్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు అనేకమైన హామీలు విద్యార్థులు, యువతకు ఇచ్చిందని కానీ నేడు వాటిని నెరవేర్చడంలో తీవ్రంగా విఫలం అయ్యిందని దుయ్య బద్దారు. రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థలకు విచ్చలవిడిగా పర్మిషన్లను మంజూరు చేస్తూ విద్యారంగ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని విమర్శించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ ప్రైవేట్ యూనివర్సిటీలకి పెద్దపీట వేస్తుందని కార్పొరేట్లకు ఊడిగం చేయకుండా యూనివర్సిటీల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. బిజెపి ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి ఎంతో గాను కృషి చేస్తామని చెప్పి నేడు యూనివర్సిటీల అభివృద్ధి ఏమాత్రం పనిచేయడం లేదని అన్నారు. యూనివర్సిటీలలో పీ. హెచ్ .డి చేస్తున్న రీసెర్చ్ స్కాలర్లకు నిధుల విడుదల చేయాలని పేర్కొన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే విద్యారంగ అభివృద్ధి కృషి చేయాలని లేని పక్షంలో దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా అనేకమైన ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు మెట్టు రాకేష్,నాయకులు సార్ల సతీష్ ,రాజేష్,మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.




## మహేందర్ వేముల కి " ఉగాది పురస్కారం" తో పాటు జ్యోతిర్వేది బిరుదు ప్రదానం ;




**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మార్చి 24 ,(చట్టం బ్యూరో) :** వైదిక జ్యోతిష్య రంగంలో సేవలు అందిస్తున్న ప్రముఖ జ్యోతిష నిపుణుడు మహేందర్ వేముల గారికి ప్రతిష్టాత్మకమైన "జ్యోతిర్వేది బిరుదు తో ఉగాది పురస్కారం" ఘనంగా ప్రదానం చేయబడింది. శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా హైదరాబాద్‌లోని హోటల్ కినారా గ్రాండ్‌లో విశ్వజ్యోతి జ్యోతిష్య విజ్ఞాన సంస్థ నిర్వహించిన ఈ వైభవమైన కార్యక్రమంలో, జ్యోతిష్య శాస్త్ర అభివృద్ధి, ప్రజలకు మార్గదర్శనం, మరియు ఆధ్యాత్మిక సేవలందించడంలో మహేందర్ వేముల చేసిన కృషిని గుర్తించి ఈ గౌరవాన్ని అందజేశారు. కార్యక్రమానికి ప్రముఖ ఆచార్యులు, జ్యోతిష పండితులు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా మహేందర్ వేముల మాట్లాడుతూ, ఈ గౌరవాన్ని అందించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరింతగా జ్యోతిష్య సేవలు అందించాలని సంకల్పం వ్యక్తం చేశారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షం

హైదరాబాద్,మార్చి24 : హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులు, ఉరుములతో వర్షం పడింది. పలు చోట్ల రహదారులపై భారీగా వరద చేరడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గచ్చిబౌలి వంతెనపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మణికొండలో వడగళ్ల వాన కురిసింది. యూసుఫ్‌గూడ, శ్రీకృష్ణనగర్‌లో రహదారులను వాన నీరు ముంచెత్తింది. బేగంబజార్, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, లిబర్టీ, హిమాయత్ నగర్, లక్డీకాపుల్, కుత్బుల్లాపూర్ తదితర ప్రాంతాల్లో రహదారులపై వాన నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

## రెండు వాటర్ ట్యాంకులకు మోక్షం.



**పెగడపల్లి, మార్చ్ 24( చట్టం న్యూస్ ):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం పరిధిలోని నందగిరి గ్రామ పంచాయతీ పరిధిలో గత ఏడు సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న రెండు వాటర్ ట్యాంకులకు ఎట్టకేలకు మోక్షం లభించింది. గ్రామ ప్రజల తాగునీటి కష్టాలను గుర్తించిన సర్పంచ్ ధనియాల రజిత సురేష్ గారు, ఉప సర్పంచ్ తౌటుశేఖర్.మరియు వార్డు సభ్యులు గర్వంద సురేష్. వార్డు సభ్యులు గ్రామపంచాయతీ పాలకవర్గం. ప్రత్యేక చొరవ తీసుకుని, ఈరోజు ఆ ట్యాంకులకు మరమ్మతులు చేయించి పునరుద్ధరించారు. ఏళ్ల నాటి సమస్యను పరిష్కరించి గ్రామ అభివృద్ధిలో భాగస్వాములైన ప్రజా ప్రతినిధులందరికీ గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మంత్రి నారా లోకేష్ గారి ప్రత్యేక చొరవతో ఆర్డీటీకి అనుమతులు

**టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి అలం నరసానాయుడు...**



**నార్పల మార్చి 24, (చట్టం) న్యూస్ :** కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరిపి రూరల్ డెవలప్ మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) సేవలు కొనసాగేలా శాశ్వత పరిష్కారం తీసుకొచ్చిన మంత్రి నారా లోకేష్ గారు రాయలసీమ ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతూ ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి అలం నరసానాయుడు గారు మాట్లాడుతూ అనంతపురంలో యువగళం పాదయాత్ర చేసిన సమయంలో ఆర్డీటీ సేవలు యధావిధిగా కొనసాగేలా చర్యలు తీసుకుంటానని ఇచ్చిన హామీని నెరవేర్చి మాట నిలబెట్టుకున్నారన్నారు. అనంతపురం జిల్లాకు ఇది ఒక వరంలాంటిదన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మంత్రి నారా లోకేష్ గారు ప్రత్యేక చొరవ చూపి ఢిల్లీ వెళ్లిన ప్రతిసారి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , కేంద్ర మంత్రి అమిత్ షా గారి దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కారం లభించేలా చేశారన్నారు. ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఎ రెన్యువల్ కోసం అనంతపురం జిల్లా ప్రజా ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎనలేని కృషి చేశారన్నారు. రాయలసీమలో అభాగ్యులకు అండగా సేవలందిస్తున్న ఆర్డీటీ ఎఫ్ సి ఆర్ ఎ రెన్యువల్ ప్రత్యేక చొరవ తీసుకుని చేసినందుకు నారా లోకేష్, నారా చంద్రబాబునాయుడు గారు అనంతపురం చరిత్రలో నిలిచిపోతారన్నారు. 1969 నుంచి లక్షలాదిమంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందన్నారు. విద్య, వైద్యం, సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, క్రీడల్లో ఈ ట్రస్ట్ విశేషమైన సేవలు అందిస్తుందన్నారు.

పేదల జీవితాల్లో విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి ద్వారా మార్పులు తీసుకురావాలన్న కూటమి ప్రభుత్వ అజెండా, ఆర్డీటీ ఎఫ్ సి ఆర్ ఎ రెన్యువల్ కూడా లక్ష్యం అన్నారు. ఆర్డీటీ ని ఎఫ్ సీఆర్ ఏ రెన్యువల్ పొడగించకుండా కేంద్రం నిలిపివేస్తే వైసీపీ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆదివాసీల సంక్షేమం, దళితవాడల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పేదరిక నిర్మూలన లాంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్న ఈ సంస్థకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలబడుతుందన్నారు. దశాబ్దాలుగా పేదల కోసం సేవలందిస్తున్న ఈ సంస్థ నేడు మళ్లీ తన కార్యకలాపాలను యధావిధిగా కొనసాగిస్తోందంటే అది కూటమి ప్రభుత్వం చొరవతోనే సాధ్యమైందన్నారు.

## ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం

**పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్**




**భూదాన్ పోచంపల్లి ; మార్చ్ 24 (చట్టం ప్రతినిధి) :** ఖాతాదారులకు మెరుగైన సేవలను అందించడమే బ్యాంకు లక్ష్యమని పోచంపల్లి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ తారక రమేష్ అన్నారు . రాష్ట్రవ్యాప్తంగా అర్బన్ బ్యాంకు 22 శాఖలుగా కలిగియున్నది . అర్బన్ బ్యాంకు 52 వ సర్వసభ్య సమావేశం కొంగరి భాస్కర్ ఆడిటోరియంలో నిర్వహించారు . ఈ సందర్భంగా సీఈవో సీత శ్రీనివాస్ మాట్లాడుతూ 23 3 2026 నాటికి 313. 62 కోట్ల రూ. డిపాజిట్లు కాగా బ్యాంక్ మొత్తం 556 కోట్లకు చేరిందని అన్నారు. ప్రభుత్వ మరియు కార్పొరేట్ బ్యాంకులకు దీటుగా ఖాతాదారులకు సేవలు అందించడమే బ్యాంకు లక్ష్యం . కార్యక్రమంలో వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్ , డైరెక్టర్లు కర్నాటి బాలసుబ్రమణ్యం హరిశంకర్ , సురపల్లి రమేష్, రాపోలు వేణు , గుండు కావ్య , కర్నాటి భార్గవి , కొండమడుగు ఎల్ల స్వామి , మక్తాల నరసింహ తదితరులు పాల్గొన్నారు .


## పశువులకు గాలి కుంట వ్యాధి నిరోధిక టీకాల శిబిరం.



**పెగడపల్లి, మార్చ్ 24( చట్టం న్యూస్ ):** జగిత్యాల జిల్లా పెగడపెల్లి మండల పరిధిలోని వెంగళాయిపేట గ్రామ సర్పంచ్ మోకెనపెల్లి గోపాల్,ఆధ్వర్యంలో పశువులకు గాలి కుంట వ్యాధి నివారణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ హేమలత,పాల్గొని ఆవులకు గేదెలకు గాలి కుంట వ్యాధి నివారణ టీకాలు వేసి రైతులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు శ్రీరాం నర్సయ్య,మాజి ప్రజా ప్రతినిధులు కడారి సుప్రియ-తిరుపతి, కర్ణాకర్,రాజిరెడ్డి,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పోస్టింగ్ ఇచ్చి ఆదుకోవాలని వినతి




**కొడిమ్యాల, మార్చి 24(చట్టం) :** జూనియర్ పంచాయతీ సెక్రటరీలు(జెపిఎస్)గా ఎంపికైన అభ్యర్థులకు పోస్టింగ్ ఆర్డర్ ఇచ్చి ఆదుకోవాలని ఆర్టీఐ జగిత్యాల జిల్లా అధ్యక్షులు అక్కపెల్లి రవీందర్ మంగళవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ బి.రాజగౌడ్ కు వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మెమో నంబర్ 2560/సిపిఆర్ అండ్ ఆర్ఇ/బి2/2017 ఆదేశాల మేరకు స్పోర్ట్స్ కోటా కింద నియామకమైన ఆరుగురు అభ్యర్థులకు జిల్లాలో ఖాళీగా ఉన్న పంచాయతీలలో పోస్టింగ్ ఇచ్చి ఆదుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.

# చట్టం సాహితీ లోకం

95814 19999

## నా కవిత్వం నిత్య చైతన్య ప్రభోధాలు....



మదిలో భావాలు మొదలాడగా
కలం చేత పట్టి కవిత రాయబట్టాను

కలం నామాట వినకుండా తన మానాన
తాను రాయడం మొదలుపెట్టినది

భావాలు రెక్కలు విప్పికొని
రివ్వున ఎగురుతున్నాయి

సమాజంలోని అసమానతలను
ఎత్తిచూపుతూ రాస్తానంటొంది

యదార్థాలను ఒంటబట్టించుకొని
నొక్కి నొక్కి రాస్తానంటుంది

అక్షరాలు నిత్య చైతన్యాలై
ప్రజ్వలిస్తూ ప్రకాశిస్తూవున్నాయి

సెలయేటి సవ్వడులు వలే
పరవళ్ళు తొక్కుతున్నాయి

నా కవనంలో నిజాలు
నిర్భయంగా మాట్లాడుతున్నాయి

నా కవిత్వం నిత్య చైతన్య ప్రభోధాలు
నా కవనాలు సత్య శోధకాలు.

రచన:- వేనాప
వేంకట నారాయణ పరిమి
జి.ప.ఉ.పా.గుడిబండ
98484 32533

చట్టం సాహితీ లోకం 95814 19999

## కవితా.. ఓకవితా..చూపించు మంచి భవిత.:



కవితా..నవతకై తపిం ప్రతి చోటా
అంకురమై మొలకెత్తు ప్రతి నోట
అంకుశమై చెడుపై దండెత్తు
అమృత బిందువులై వెదజల్లు
అహరహరము అణగారిన వర్గాలకై తపించు..
కవితా..ఓ కవితా..చూపించు మంచి భవిత.

ఆమనితో సేద దీరమంటుంది మది
ఆదమరచి ఉండకూడదంటుంది
ఆవేశము పదములో చూపమంటుంది
ఆలోచన లే నీ నయనాలు కావాలంటుంది...
కవితా..కవితా..చూపించు మంచి భవిత

ఇహ పర సుఖములపైనా
ఇనుడివేసవితాపము పైనా
ఇద్దరి మనుజుల వేదన పైనా
ఇతమిద్ధం లేని విషయాలపైనా...
కవితా..ఓ కవితా..చూపించు మంచి భవిత.

ఈసురోమని సమాజమున్నపుడు
ఈసడించు వారు ఎక్కువైనప్పుడు
ఈసుని ఆజ్ఞను జనులు పాటించనపుడు
ఈటెలమాటలువదలిసరసపు విరిజల్లులు మనమునచల్లుతు
కవితా.. ఓ కవితా..చూపించు మంచి భవిత.

సకల జనులు మధ్యలో మంచిని చూపించు
అగ్ర దేశాలనడుమ శాంతిని ప్రభోదించు
అధికారం, అహంకారం వలదని చాటించు
నేటి సమాజానికి నీవు కావాలి జ్వలిత
కవితా..ఓ కవితా..చూపించు మంచి భవిత.

కవికోకిల కొఠారి వెంకటరత్నం.
9000169823

చట్టం సాహితీ లోకం 95814 19999

## మా ముద్దుల మనవడు



వచ్చాడు వచ్చాడు మా మనవడు వచ్చాడు.
తెచ్చాడు తెచ్చాడు సంబరాలను తెచ్చాడు.
ఆటపాటలతోడ ఇల్లంతా సందడే సందడి.
ఇటు వస్తే అటు, అటు వస్తే ఇటు తిరుగుతూ రోజంతా ఆడిన తగ్గదు, వాడి వంటిలో వడి.
ఆడుకునే బొమ్మలు చూస్తే, అవి కావాలంటాడు.
చేతికి ఇస్తే అటు ఇటు తిప్పి చూసి విసిరేస్తాడు.
ముక్కలైన వాటిని బిగించాలని చూసే మెకానిక్కు.
ఏ వస్తువైనా విరగ్గొట్టి బిగిస్తేనే వాడికి వస్తుంది కిక్కు.
ఏది చూసినా నోటిలో పెడతాడు. నమలలేక బోసినవ్వు.
అదో ఇదో ఎక్కాలని చూస్తాడు. బోర్లా పడితే కెవ్వు కెవ్వు.
అడిగింది ఈయకపోయామో, లేస్తుంది ఇంటి కప్పు.
ప్రతి వస్తువు వైపు చూస్తాడు ఎంతో ఆసక్తిగా.
దారిన పోతుంటే వచ్చే పోయే వాహనాలను కొత్తగా.
ఎదురయ్యే ప్రతి సందడి, ప్రతి శబ్దము వాడికి వింతగా.
నా బండి హారను వినగానే తాతా అంటు గారాము.
ఆ బండి ముందు కూర్చొని నాతో షికారుకై మారాము.
జేబులో చెయ్యి పెట్టి గెలుకుతాడు. పెన్ను తీసి కింద వేస్తాడు.
తీయడానికి వంగలేక వంగుతుంటే పకపకా నవ్వుతాడు.
వాడు చెప్పే కబుర్లు అంతగా అర్థం కావు మాకు.
కానీ వాడి లోకం చాలా అద్భుతమైనది.
చిత్రమైనది.
వాడి వదనంపై ఉండే చిరునవ్వంత నిర్మలమైనది.
ఆకలైతే పాలన్నము కోసం ఒకటే గోల చేస్తాడు.
కడుపునిండా గానే మళ్లీ ఆటలోకి వెళతాడు.
మేము గురక పెట్టి నిద్రపోతుంటే చేస్తాడు భలే మిమిక్రీ.
మా మనవడు ఉన్నచోట విచారానికి లేనే లేదు ఎంట్రీ.
ఆడినంతసేపు ఆడతాడు. అమ్మమ్మ గుర్తొస్తే గిలగిలలాడతాడు.
అమ్మమ్మ కనిపించగానే ఒక దూకుతో దగ్గరకు వెళతాడు.
ఎంత పనిలో ఉన్నా గోల చేసి తెగ చికాకు పెడతాడు.
ఎంత చికాకులో మనం ఉన్నా తన నవ్వుతో దూరం చేస్తాడు.

కవి: ముక్కా సత్యనారాయణ
పెనుగంచిప్రోలు, ఎన్టీఆర్ జిల్లా

చట్టం సాహితీ లోకం 95814 19999

## జీవన మార్గం



బేషిజాలకు పోకుమా నరాలు తెగ గొట్టుకోకు
మర్మం తెలిసి నడుచుకో మనసు లోతున ఆలోచించు

ముందు చూపుతో అడుగు వేసుకో మార్గం సరిగ్గా ఎంచుకో
అన్ని కాలాలు ఒకటే కావు స్థితి గతులు మారుతూనే ఉంటాయి మంచే జరుగ వచ్చునని నమ్ముకో

జాగ్రత్తగా సాగితేనే సానుకూల కాలం నీ వెంట నడుస్తుంది
దానిని వరమని భావించి సరైన దారిలో మలుచుకో

జీవితం ఒడిదుడుకుల సముద్రం అలల్ని గమనిస్తూ ముందుకు సాగు
క్షిపణిలా దూసుకెళ్లి లక్ష్యాన్ని చేరే దిశగా నడుచుకో

తప్పులు తెలిసి సరిచేసుకుంటే, కన్నీటి భారాలు తగ్గిపోతాయి
ఘోర తపస్సులు అవసరం లేదు జ్ఞానం నీకు మార్గదర్శి

లక్ష్యం స్పష్టంగా ఉంటే అడ్డంకులు నీ దారిలో నిలవవు
పనికిరాని పుట్ట చెదలు వరదలో కలిసిపోవునవి

రచన....సయ్యద్ హయ్యూల్ హయ్యూమ్
చురకశ్రీ కావలి నెల్లూరు జిల్లా.

చట్టం సాహితీ లోకం 95814 19999



## సందేశాత్మక టెలీ ఫిలిం "చదరంగం"

చదరంగం (కడుపు తీపి) టెలీ ఫిలిం గూండ్ల నారాయణ దర్శకత్వంలో మూడు రోజులు పాటు షూటింగ్ జరుపుకొని విడుదలకు సిద్ధమవుతుంది. క్రిష్ణంశెట్టి సుబ్బారావు,గూండ్ల నారాయణ కథను రచించగా గూండ్ల నారాయణ దీనికి తుది మెరుగులు దిద్ది దర్శకత్వం వహించడం జరిగింది.
నిర్మాతగా పాశం దయానందరెడ్డి ఉన్న ఈ టెలీ ఫిలింలో 20 మంది భారీ తారాగణంతో మన ముందుకు వస్తుంది.
కష్టపడి ఉన్నత స్థాయికి ఎదిగిన రాజశేఖర్ కుటుంబం యొక్క కథను తీసుకొని అందులో ఎన్నో మలుపులు తిప్పుతూ కన్న కొడుకు మీద కడుపు తీపి ఎంత ఉన్నా పెంపుడు కొడుకు మంచితనానికి విలువనిచ్చి సందేశాత్మకంగా తీసిన లఘుచిత్రమే ఈ చదరంగం.
ఇందులో గూండ్ల నారాయణ, క్రిష్ణంశెట్టి సుబ్బారావు డాక్టర్ రాధా కుసుమ, శోభా దేశ్పాండే, వివేకానంద వాడకట్టు, మోటూరి నారాయణరావు, సయ్యద్ బురాన్, దయానంద రెడ్డి, రవీంద్రబాబు అరవా, సత్యనారాయణ, కాదంబరి కృష్ణ ప్రసాద్, మీనా వాడకట్టు, వసంత శోభ, సుజాత కోకిల, ధనమ్మ రెడ్డి, ప్రియాంక, బుక్కపట్నం రమాదేవి, అరవా నాగమణి, పురుషోత్తం, వెంకటలక్ష్మీ తదితరులు నటించారు.
కెమెరామెన్ పిడుగు రాజశేఖర్ చక్కటి సన్నివేశాలను చిత్రీకరించారు.
నేటి సమాజంలో జరుగుతున్న ఇతివృత్తాన్ని తీసుకొని చక్కటి కథాంశంతో రూపొందిన చిత్రం ఇది.
త్వరలో ఎడిటింగ్ చేసుకొని నవత టీవీ చానెల్ ద్వారా త్వరలో రిలీజ్ అవుతుందని దర్శకులు గూండ్ల నారాయణ చెప్పారు

చట్టం సాహితీ లోకం 95814 19999

## మొక్క మనిషి :



బలురక్కసి చెట్ల వంటిదాయే
"నా బాల్యం "
ఒలీవ చెట్ల వంటిదాయే
" యౌవ్వనం..."
అంజూర వంటిదాయే
"నా వృద్ధాప్యం.."
శబరి వనాలకు బదరీవనలకు "దారేదని "
జీవితమంతా.. వాపోతిని..
దేవదారు వృక్షాల
పరిమిళాలు నా జీవిత
సారములు
సరళ వృక్షకలప వంటి
గట్టితనాలు నా దేహదారుద్యాలు...
తుమ్మ వంటి చిన్నచూపులు
కొన్ని నా జీవితఘట్టాలు..
సింధూరము, గంధపు చెట్ల వంటి "లేపనలా" వ్యాపకములు
"నా జీవిత గమనాలు "
అంజూర ఖర్జూర ద్రాక్షఫలములు..
" నా జీవితపు విలువలు "
తాళవృక్ష,"నారికేళము "వంటి నడవడి
"నా జీవిత సారాంశం "
మామిడి జామకాయల
పసిపసర్ల వేవగింపులు
పరిపక్వత చెందిన
ఫలాలమధురత్వ
తీపి జ్ఞాపకాలు..
"నా జీవిత ఒడిదుడుకులు "
అనేక కంద్లున్నా
పనసపండ్ల సీతఫలముల పైన్యాపిల్ల రంగురుచుల
వర్ణద్రావ్యాలు
"నా జీవిత దశల నిర్మాణాలు " తుమ్మ బెరల్లా
మొండి చింతల
పురాతణవేప,మామిడి చెట్ల
పులుపు చేదు తీపి జ్ఞాపకాలు
"నా జీవిత సుఖదుఃఖాలు "
గసగసాల పసుపు మొగ్గల
లవంగిపట్టాల
యాలుకువిత్తనాల వెల్లుల్లిల్లాల..
వాము జిలకర్ర
నూనెబెల్లాల
"వంట సరుకుల సామాగ్రి"
"నా జీవిత ప్రయాణాల సంచి"
నీటి మొక్కల "నాచునుంచి "
పరిణామ క్రమంలో
ఉద్భవించిన
మహావృక్షంలా...
ప్రౌఢ జీవిత దశ నుంచి
ఉన్నత
జీవుల్లాఉద్భవించిన
డైనోసార్ల... ఫారెస్ట్ టైగర్ల
పకృతి పరిణామ క్రమంలో ఉద్భవించిన
'మహా "ప్రాణకోటి"లో
" నాకు "మీకు
"ఈ మానవ జన్మ"
దేవానుగ్రహం...
నీతి నిజాయితీ
విలువల
గర్భగుడి
"మానవ జీవిత సారాంశం "
"మొక్క మనిషి కేసరి "
జైహింద్..

డాక్టర్. సుధాకర్ సేవ రత్న ఖమ్మం జిల్లా
9390708322.

చట్టం సాహితీ లోకం 95814 19999

## అంశం: బొంత పురుగునే..




నేనొక అద్భుతం
మీ ఊహకందని రహస్యం
నా రూపం వికృతం
నా జన్మ మీకు గుణపాఠం
నన్ను చీదరిస్తూ చీ
అనుకున్నా
నన్ను ముట్టుకోలేక
చీపురుతో విసిరేసినా
పుల్లతో గాయం చేసినా
కష్టాలను ఓర్చుకొని
కన్నీటిని దిగమింగి
గాయాలను లెక్కచేయక
ఎదుగుతూనే ఉంటా
నీనేమిటో తెలిపే వరకు
అల్ప జీవినని అలుసు చేస్తే
నాలో దాగిన అందానికి
మీరంతా దాసోహం
ఓపికతో నన్ను నేను
మార్చుకొని
నేను ఏమిటో నిరూపిస్తా
నా వికృత రూపమే చూశారు
నాలో దాగిన సహజ సౌందర్యం
గుర్తించదు మీ అజ్ఞానం
రంగు రంగుల సీతాకోక చిలుకనై
ఆకాశంలో విహరిస్తాను స్వేచ్ఛగా
చులకన చేసి చూడకు దేనిని
ఎన్ని అద్భుతాలు దాగిఉంటాయే
ప్రతి జీవిలో
బొంత పురుగునే కానీ..
నేనొక అద్భుతం
విజయం సాధించేవరకు
మౌనంగా ఉండే మార్పును నేను
సీతాకోక చిలుకను

కవి రచయిత
భారత్ విభూషణ్
గుర్రం జాషువా సాహిత్య పురస్కార గ్రహీత
నక్క కుమారస్వామి
వంగపహడ్ -హన్మకొండ



చట్టం సాహితీ లోకం 95814 19999

## ప్లాస్టిక్ ఎవరూ నిర్మూలించాలి..!




బట్టల దుకాణం అయినా
హొటల్ అయినా
ఏ ప్రదేశం అయినా
ఎక్కడైనా
ఎప్పుడైనా
ప్లాస్టిక్ కావాలి
ప్లాస్టిక్ వాడుతూనే ఉండాలి.
మార్పు రావాలి అంటే
మారాలి అంటే ఎలా.!
మొదట మనం మారాలి
మనలో మార్పు కావాలి.
చెప్పటం కన్నా
ఆచరణలో చూపాలి.
మన ఇంటి నుండి మార్పు రావాలి

డా. యణమనగండ్ల రాజేందర్
వికాస వేదిక కార్యదర్శి
ఇల్లందు, భద్రాద్రి కొత్తగూడెం.

ప్లాస్టిక్ నిర్మూలించాలి
అవును నిర్మూలించాలి
కచ్చితంగా నిర్మూలించాలి
ఎవరు నిర్మూలించాలి
ఎందుకు నిర్మూలించాలి
దుకాణానికి వెళితే సంచి తీసుకెళ్ళం
మాంసంనకు వెళితే గిన్నె తీసుకెళ్ళం
నూనె కోసం వెళితే డబ్బా తీసుకెళ్ళం
బండికి సంచి ఉండదు
కొన్న ప్రతి వస్తువును ప్లాస్టిక్ కవర్ కావాలి
ఇంకా ఇంకా కావాలి



చట్టం సాహితీ లోకం 95814 19999

## స్ఫూర్తి

ఏ విషయాన్ని నేర్చుకోవాలనే
తపన నుంచే ఆసక్తి జనిస్తుంది
ఇది మనిషిని కార్యాచారణ
వైపుకు ఉసిగొల్పుతుంది
ప్రేరణను కార్యాచరణ దిశగా
పట్టు విడవకుండా పనిచేసేలా
మనల్ని తయారు చేస్తుంది
అనుకున్నది సాధించాలనే తపన
దృఢ సంకల్పం ఉంటేనే
ఇటువంటి స్ఫూర్తి కలుగుతుంది.

ధారణ శక్తిని పెంచుకొనే
అన్ని పద్ధతులను ఒకేసారి
సాధన చెయ్యడానికి ఉపయోగించే
సరళమైన, సులభమైన
పద్ధతిని అవలంభించాలి
చదువు ప్రారంభించే ముందు
మనస్సు ప్రశాంతంగా ఉండాలి
మనస్సు ఎంత ప్రశాంతంగా ఉంటే
అంత గ్రహణ శక్తి ఉంటుంది
కాబట్టి... మనిషికి చదువే ఆనందం
ఆభరణం, సామర్థ్యం కావాలి.

రచన : కె.మురళీమోహన్ రాజు
నెల్లూరు.
చరవాణి : 9866179385



